

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000

డిసెంబర్ 2019

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 6 | పేజీలు : 4

# కుటుంబ ప్రగతికి విద్య దోహదపడుతుంది

## ఏయూ అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు భాగం కావాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి





ఏయూన్యూస్,డిసెంబర్:కుటుంబ రూపురేఖలను మార్పుచేసే శక్తి విద్యకు మాత్రమే ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం బీచ్‌రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్‌లో ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతీ విశ్వవిద్యాలయంలో పూర్వవిద్యార్థుల సంఘాలు చురుకైన భూమికను పోషించాలన్నారు. తాము చదువుకున్న విశ్వవిద్యాలయానికి చేయూతనివ్వడానికి ఎప్పుడూ పూర్వవిద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. పూర్వవిద్యార్థుల సంఘం రూ 50 కోట్లు కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలని తాను ప్రభుత్వ పరంగా మరో 50 కోట్లు రూపాయలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నానని ప్రకటించారు.విద్య మెరుగైన జీవనాన్ని అందిస్తుందని తాను విశ్వసిస్తున్నానన్నారు. ప్రతీ అడుగు ఈ దిశగా వేయాలన్నారు. రాష్ట్రంలోని 45 వేల పాఠశాలలను మూడు దశల్లో 12 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు.చదువుల దేవాలయంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తోందన్నారు. దేశంలోని అత్యుత్తమ 5 విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూ నిలవాల్సిన అవసరం ఉందన్నారు. దేశం గర్వించే విధంగా ఏయూ నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిక్స్ దేశాలలో పరిశీలిస్తే భారత్‌లో కేవలం 23 శాతం మంది మాత్రమే ఇంటర్ విద్యను దాటి డిగ్రీ 2020 జూన్ నుంచి రాష్ట్రంలో ఒకటి నుంచి 6వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. నాలుగు సంవత్సరాలలో విద్యార్థి పదోతరగతి ఆంగ్లంలో పరీక్ష రాయడం సాధ్యపడుతుందన్నారు. దీనికి అవసరమైన ప్రణాళికలను సిద్దం చేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమిస్తామన్నారు. అధ్యాపకులకు శిక్షణ, విద్యార్థులకు బ్రిడ్జికోర్సుల రూపకల్పన జరుపుతామన్నారు. ఉపాధిని అందించే విధంగా కోర్సుల రూపకల్పన జరగాల్సి ఉందన్నారు. దీనిలో భాగంగా డిగ్రీ, ఇంజనీరింగ్‌లో హానర్స్‌ను ప్రవేశపెడతామన్నారు. ఒక సంవత్సరం పూర్తిగా ప్రత్యక్ష శిక్షణ అందించి, ఉపాధికి ఉపయుక్తంగా విద్యార్థిని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. చిన్నారులను చదివించడానికి తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా పూర్తి రీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన పథకంలో వసతికి అదనంగా మరో రూ 20 వేలు అందిస్తామన్నారు. ఉన్నత విద్యా రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నానీ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సంయుక్తంగా పనిచేస్తామన్నారు. మహానేత వై.ఎస్ రాజశేఖర రెడ్డి కన్న కలలను సాకారం చేద్దామన్నారు. టెక్‌మహేంద్ర సంస్థకు మహానేత శంకుస్థాపన చేసారని, నేడు 1200 మందికి ఉపాధిని కల్పిస్తున్నామని, దీనికి 6 వేలకు పెంచుతామన్నారు. కలసి పనిచేస్తే సాధ్యం కానిది లేదన్నారు. నిరంతరం నేర్చుకోవడం, సంపాదించడం, సమాజానికి తిరిగి ఇవ్వడం అనే మూడు అంశాలను ప్రతీ వ్యక్తి ఆచరణలో చూపాలన్నారు.ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చొరవతో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల సీట్లు రెట్టింపు చేయడం సాధ్యపడిందన్నారు. అక్కాసంస్థలో ఏంఓయూ, జిఎంఆర్ హాస్టల్ బ్లాక్, లవ్ అండ్ కేర్ సంస్థ రీడింగ్ రూమ్, హూన్ సంస్థలో నైపుణ్య శిక్షణ వంటివి కేవలం గత ఆరు నెలల కాలంలోనే సాకారం అయ్యాయన్నారు. యువతకు వై.ఎస్ జగన్ మోహన రెడ్డి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారన్నారు.పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యా రంగాన్ని ప్రోత్సహించే ముఖ్యమంత్రి నేడు రాష్ట్రం కలిగి ఉండటం మంచి పరిణామమన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా భోధన మంచి పరిణామమన్నారు. ఆంగ్ల భాష ఉన్నత అవకాశాలకు వారధిగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి దూరదృష్టి అభినందనీయమన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ధం దిశగా అడుగులు వేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ సూచించిన విధంగా ఆంగ్ల మాధ్యమాన్ని రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు.విద్యా రంగంలో చేస్తున్న మార్పులను దేశం ఆసక్తిగా చూస్తోందన్నారు. 21వ శతాబ్ధానికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందిచడం ఎంతో అవసరమన్నారు.పూర్వవిద్యార్థుల సంఘం చైర్మన్ ఆచార్య బీల సత్యనారాయణ అతిధులకు ఆహ్వానం పలికారు.గ్రంధిమల్లికార్జున రావు నూతనంగా నిర్మించి ఇవ్వనున్న హాస్టల్ సముదాయం, లవ్ అండ్ కేర్ సంస్థ నిర్వాహకులు యేసుపాదం నిర్మించి ఇవ్వనున్న రీడింగ్ రూమ్ భవనాల నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. పూర్వవిద్యార్థుల సంఘం సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.కార్యక్రమంలో మంత్రులు కురసాల కన్నబాబు, ముత్తంశెట్టి శ్రీనివాస రావు, ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ, సత్యవతి,గొట్టేటి మాధవి, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గుడివాడ అమర్‌నాథ్,చెట్టి ఫల్గుణ, విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్, లవ్ అండ్‌కేర్ సంస్థ అధినేత పి.యేసుపాదం,, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఆపూస ఉపాధ్యక్షులు మాజీ డీజీపీ ఎన్.సాంబశివ రావు, కార్యదర్శి బి.మోహన వెంకట రామ్, కుమార్ రాజ, మాజీ వీసీలు, ప్రిన్సిపాల్‌ల్స్,ఆచార్యులు, పూర్వవిద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా పలువురు పూర్వవిద్యార్థులు తమ అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పలువురు పూర్వవిద్యార్థులను ముఖ్యమంత్రి సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.





# దేశాన్ని రక్షించేది యువతరమే

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

దేశాన్ని, సమాజాన్ని నిరంతరం సంరక్షించే సమున్నత బాధ్యత యువతపైనే ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా కళాశాల వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి తదనుగుణంగా యువత పయనించాల్సిన అవసరం ఉందన్నారు.దేశ నిర్మాణంలో యువత ముఖ్యభూమిక పోషిస్తారని, మన దేశానికి యువతే సంపదగా నిలుస్తున్నారన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం న్యాయ కళాశాల దేశానికి అత్యుత్తమ న్యాయ మూర్తులను తీర్చిదిద్ది అందించిం దన్నారు. వీరిలో జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ రోహిణి వంటి వారు ఎందరో ఉన్నారన్నారు. ఇటువంటి ఘనచరితను మరింత ఇనుమడింప చేసే విధంగా నడచుకోవడం నేటి తరం విద్యార్థుల బాధ్యత అన్నారు. ఉన్నత లక్ష్యాలను స్థిరపరచుకుని ముందు కు సాగాలని ఆకాంక్షిం చారు. జిల్లా న్యాయసేవా ధికారసంస్థ కార్యదర్శి దామోదర రావు మాట్లాడుతూ ప్రాథమిక విధుల ప్రాధాన్యతను వివరించారు. యువతకు దిశానిర్ధేశం చేస్తూ దేశ నిర్మాణంలో వారు పోషించాల్సిన భూమికను తెలియజేశారు.న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణం, దేశ వికాసానికి ఉపకరిస్తున్న తీరును తెలియజేశారు. పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ శక్తివంతమైన రాజ్యాంగాన్ని దేశానికి అంబేద్కర్ అందిచారన్నారు.ఆచార్య మధుసూధన రావు మాట్లాడుతూ నిజమైన రాజ్యాంగ స్ఫూర్తిని నిలుపుకుంటూ ముందుకు సాగాలన్నారు. సామాజిక సమానత్వానికి రాజ్యాంగం ఉపకరిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆచార్య శోభశ్రీ, ఆచార్యవిజయలక్ష్మి, ఆచార్య రాజ్యలక్ష్మి, న్యాయ వాది ఫోరం ఫర్ లీగల్ ప్రొఫిషనల్స్ ప్రతినిధి కె.మురళీ, డాక్టర్ ఎల్.వి.కె ప్రసాద్ ,డాక్టర్ పి.ఆర్.అర్ ప్రకాష్, విద్యార్థి వ్యవహారాల డీన్ జి.సుధాకర్, డాక్టర్ ఎస్.హరనాథ్, డాక్టర్ పల్లవి పలకగా, చేశారు. విద్యార్థులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూతో నేపాల్ సంస్థ ఎంఓయూ

ఏయూన్యూస్,డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో నేపాల్‌కు చెందిన ఖాట్మండు మేక్స్ వే ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అవగాహ ఒప్పందం చేసుకుంది. మంగళవారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఖాట్మండు సంస్థ సిఈఓ గంభీర్ భగత్‌లు సంతకాలు చేశారు.అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూలో అందిస్తున్న కోర్సును అభ్యసించే విధంగా విద్యార్థులకు అవసరమైన సమాచారాన్ని, సహకారాన్ని ఖాట్మండు సంస్థ అందిస్తుంది. భారత్-నేపాల్ దేశాల మధ్య సామాజిక, సాంస్కృతిక సారూప్యతలు ఉన్న నేపధ్యంలో నేపాల్ దేశ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశించడానికి ఏయూ ఎంతో అనుకూలంగా ఉంటుంది. నేపాల్ విద్యార్థులు ఏయూలో చేరడానికి అవసరమైన సంపూర్ణ సమాచారం, సమన్వయం చేస్తూ విద్యార్థులకు మార్గదర్శకం అందిచడం జరుగుతుంది. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.
:

# ఆత్మస్థైర్యంతో అడుగేస్తే విజయం మీ సొంతమవుతుంది

# ఉన్నత లక్ష్యాను ఏర్పరచుకోవాలి

## వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి



ఏయూన్యూస్,డిసెంబర్ :పాఠశాల స్థాయినుంచి ఆత్మస్థైర్యంతో అడుగేస్తే విజయం మీ సొంతమవుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో విశాఖ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(విపుస్మ) నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఉన్నత లక్ష్యాలను స్థిరపరచుకుని వాటిని సాధించే దిశగా పనిచేయాలన్నారు. బిల్‌గేట్స్, సచిన్ టెండూల్కర్ వంటి వారి జీవితాలను ఉదహరిస్తూ వారు లక్ష్యాలను చేరుకోవడానికి చిన్నతనం నుంచి చేసిన కృషిని వివరించారు. సానుకూల ఆలోచనలు, సానుకూల దృక్పధాలు వ్యక్తి జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తాయన్నారు. విజయం సాధించడానికి ఆత్మవిశ్వాసం ఎంతో ప్రధానమన్నారు. దీనిని ఎప్పుడూ కోల్పోరాదన్నారు. పరాజయం తాత్కాలికమని, సరైన మార్గదర్శకంతో పనిచేస్తే విజయం సాకారం అవుతుందన్నారు. ప్రతీ విద్యార్థి భయాన్ని దరిచేరనివ్వకుండా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.నిరంతరం జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలనే తపనతో ముందుకు సాగాలన్నారు. ఆలోచన, జీవనం, వ్యక్తిత్వం అలవడే వయసులో మీరంతా ఉన్నారన్నారు. మంచి వ్యక్తిత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి రాష్ట్రంలో విద్య రంగానికి అధిక ప్రాధాన్యతను అందిస్తున్నారన్నారు. చిన్నారులను బడికి చేర్చే విధంగా అమ్మ ఒడి పథకం నిలుస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి చదువుల దీపాలుగా మారి వారి కుటుంబానికి వెలుగులు పంచాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ 150 జయంతి సంవత్సరాన్ని పురస్కరించుకుని విశాఖలోని మధురవాడ నుంచి కూర్మన్నపాలెం వరకు ఉన్న జాతీయ రహదారికి మహాత్మగాంధీ రహదారిగా నామకరణం





చేయాలని విపుస్మ సభ్యులు చేసిన ప్రతిపాదను ఎంపీ వి.విజయసాయి రెడ్డి దృష్టికి తీసుకువెళతానన్నారు.విపుస్మ చీఫ్ మెంటార్ ఏ.క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సహకారంతో విద్యారంగానికి అవసరమైన విభిన్న కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. గ్రేడింగ్ విధానం, ఇంజనీరింగ్ విద్యార్థులకు బిఈడి చేసే అవకాశం కల్పన, విశాఖలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం వంటి ప్రతిపాదనలు మా సంస్థ నుంచి వచ్చినవేనన్నారు. తమ అసోసియేషన్ నుంచి ప్రతీ సంవత్సరం ఉపాధ్యాయుల, విద్యార్థుల, మేనేజ్‌మెంట్‌కు ఉపయుక్తంగా సామర్థ్యాల పెంపుకు అవసరమైన విభిన్న కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సంస్థ అద్యక్షులు ఎం.వెంకట రావు మాట్లాడుతూ విద్యార్థులు తొలిసారిగా పాఠశాల విద్యను పూర్తిచేసే స్థాయికి చేరుకున్నారన్నారు. మంచి ఉత్తీర్ణతతో తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పాఠశాలల యాజమాన్యాలకు వీసీ ప్రసాద రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను ప్రధానంచేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎస్.శ్రీనివాస రావు, కోశాధికారి ఎం.వి.వి సత్యనారాయణ, వి.శివ రామ్ ప్రసాద్ మెనన్, సి.హెచ్ సూరిబాబు, పి.నూకరాజు, వివిధ పాఠశాలల నిర్వాహకులు, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై సతీష్, భౌతికశాస్త్రంపై రాజ్ కుమార్, సోషల్‌లో మహేశ్వర రావు, ఇంగ్లీషులో సోమయాజులు, తెలుగులో చినసూర్యనారాయణ, బయాలజీలో అల్లా ఉద్దీన్, హిందిపై మధుమతిలు విద్యార్థులకు అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వందలాది పాఠశాలలకు చెందిన మూడు వేల మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆత్మస్థైర్యంతో అడుగేస్తే విజయం మీ సొంతమవుతుంది

# ఉన్నత లక్ష్యాను ఏర్పరచుకోవాలి

## వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూన్యూస్,డిసెంబర్, పాఠశాల స్థాయినుంచి ఆత్మస్థైర్యంతో అడుగేస్తే విజయం మీ సొంతమవుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో విశాఖ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(విపుస్మ) నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఉన్నత లక్ష్యాలను స్థిరపరచుకుని వాటిని సాధించే దిశగా పనిచేయాలన్నారు. బిల్‌గేట్స్, సచిన్ టెండూల్కర్ వంటి వారి జీవితాలను ఉదహరిస్తూ వారు లక్ష్యాలను చేరుకోవడానికి చిన్నతనం నుంచి చేసిన కృషిని వివరించారు. దీనిని ఎప్పుడూ కోల్పోరాదన్నారు. పరాజయం తాత్కాలికమని, సరైన మార్గదర్శకంతో పనిచేస్తే విజయం సాకారం అవుతుందన్నారు. ప్రతీ విద్యార్థి భయాన్ని దరిచేరనివ్వకుండా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.నిరంతరం జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలనే తపనతో ముందుకు సాగాలన్నారు. ఆలోచన, జీవనం, వ్యక్తిత్వం అలవడే వయసులో మీరంతా ఉన్నారన్నారు. మంచి వ్యక్తిత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి రాష్ట్రంలో విద్య రంగానికి అధిక ప్రాధాన్యతను అందిస్తున్నారన్నారు. చిన్నారులను బడికి చేర్చే విధంగా అమ్మ ఒడి పథకం నిలుస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి చదువుల దీపాలుగా మారి వారి కుటుంబానికి వెలుగులు పంచాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ 150 జయంతి సంవత్సరాన్ని పురస్కరించుకుని విశాఖలోని మధురవాడ నుంచి కూర్మన్నపాలెం వరకు ఉన్న జాతీయ రహదారికి మహాత్మగాంధీ రహదారిగా నామకరణం చేయాలని విపుస్మ సభ్యులు చేసిన ప్రతిపాదను ఎంపీ వి.విజయసాయి రెడ్డి దృష్టికి తీసుకువెళతానన్నారు.విపుస్మ చీఫ్ మెంటార్ ఏ.క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సహకారంతో విద్యారంగానికి అవసరమైన విభిన్న కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. గ్రేడింగ్ విధానం, ఇంజనీరింగ్ విద్యార్థులకు బిఈడి చేసే అవకాశం కల్పన, విశాఖలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం వంటి ప్రతిపాదనలు మా సంస్థ నుంచి వచ్చినవేనన్నారు. తమ అసోసియేషన్ నుంచి ప్రతీ సంవత్సరం ఉపాధ్యాయుల, విద్యార్థుల, మేనేజ్‌మెంట్‌కు ఉపయుక్తంగా సామర్థ్యాల పెంపుకు అవసరమైన విభిన్న కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సంస్థ అద్యక్షులు ఎం.వెంకట రావు మాట్లాడుతూ విద్యార్థులు తొలిసారిగా పాఠశాల విద్యను పూర్తిచేసే స్థాయికి చేరుకున్నారన్నారు. మంచి ఉత్తీర్ణతతో తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పాఠశాలల యాజమాన్యాలకు వీసీ ప్రసాద రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను ప్రధానంచేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎస్.శ్రీనివాస రావు, కోశాధికారి ఎం.వి.వి సత్యనారాయణ, వి.శివ రామ్ ప్రసాద్ మెనన్, సి.హెచ్ సూరిబాబు, పి.నూకరాజు, వివిధ పాఠశాలల నిర్వాహకులు, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై సతీష్, భౌతికశాస్త్రంపై రాజ్ కుమార్, సోషల్‌లో మహేశ్వర రావు, ఇంగ్లీషులో సోమయాజులు, తెలుగులో చినసూర్యనారాయణ, బయాలజీలో అల్లా ఉద్దీన్, హిందిపై మధుమతిలు విద్యార్థులకు అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వందలాది పాఠశాలలకు చెందిన మూడు వేల మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు.


# నేషనల్ సైబర్ డిఫెన్స్ రిసోర్స్ సెంటర్‌గా ఏయూకు గుర్తింపు

ఏయూ న్యూస్ డిసెంబర్ , ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ మరో ప్రతిష్టాత్మకమైన గుర్తింపు సాధించింది. నేషనల్ సైబర్ డిఫెన్స్ రిసోర్స్ సెంటర్‌గా గుర్తింపు పొందింది. ఈ మేరకు నేషనల్ సైబర్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ స్టాండర్స్ గుర్తింపు జారీచేసింది. ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకులు ఆచార్య ఎస్.పల్లం శెట్టి గుర్తింపు పత్రాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించడం పట్ల కేంద్రం సంచాలకులను అభినందించారు. మరింత ఎక్కువ మందికి సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించే దిశగా పనిచేయాలని సూచించారు. కేంద్రం సంచాలకులు ఆచార్య ఎస్.పల్లం శెట్టి మాట్లాడుతూ డిఫెన్స్ స్టడీస్ సెంటర్‌కు నేషనల్ సైబర్ డిఫెన్స్ రిసోర్స్ సెంటర్‌గా గుర్తింపు లభించడం, తద్వారా విద్యార్థులకు, యువతకు సైబర్ సెక్యూరిటీ సంబంధిత అంశాలపై నిరంతరం శిక్షణ తరగతులను అందించడం జరుగుతుందన్నారు. సైబర్ సెక్యూరిటీపై సదస్సులు, అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు, కళాశాల విద్యార్థులకు ఉపయుక్తమైన వైవిధ్యమైన కోర్సులను అందించడం సాధ్యపడుతుందన్నారు.

# ఏయూలో ఆకాష్ సంస్థ ప్రాంగణ నియామకాలు

ఏయూ న్యూస్, డిసెంబర్ , ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆకాష్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్(న్యూ డిల్లీ) ప్రాంగణ నియామకాలు నిర్వహించింది. రసాయన శాస్త్రం, జువాలజీ, బోటనీ, బయెటెక్నాలజీ, మైక్రోబయాలజీ మెత్తం 200 మంది విద్యార్థులు వ్రాత పరీక్షకు హాజరవగా వీరిలో 71 తుది ఎంపికలు జరుపుతున్నారు. ఆ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిలోసత్కరించారు.

# యువతనుంచి నూతన ఆలోచనలు ఉద్భవించాలి

## వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

ఏయూన్యూస్,డిసెంబర్ :యువత నుంచి నూతన, సృజనాత్మక ఆలోచనలు ఉద్భవించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న శ్రీఘ్ర తంత్ర హ్యాకథాన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజ సమస్యలకు పరిష్కారం చూపడంలో యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికతో ఎదుగుతున్న తరం ప్రస్తుతం ఉందన్నారు. యువతకు ఇది మంచి అవకాశమని, తమ ఆలోచనలకు రూపం కల్పిస్తూ నూతన ఆవిష్కరణలకు జరపాలని సూచించారు. వర్సిటీలో హ్యాకథాన్ నిర్వహించడం ఎంతో మంచి పరిణామమన్నారు. నిర్ణీత సమయంలో సమస్యలకు పరిష్కారాలను చూపే అవకాశం దీని వలన కలుగుతుందన్నారు. కార్పొరేట్ రంగంలో రాణించే శక్తి యువతకు అలవరుతుందన్నారు. విద్యార్థులకు అనువైన పరిస్థితులను కల్పించడం ఎంతో అవసరమన్నారు. వ్యవస్థలో ప్రతీ వ్యక్తి భాగమేనని, సమాజ బాధ్యతలను స్వీకరించడం ఎంతో అవసరమన్నారు. ప్రతీ ఆచార్యుడు పరిశోధన ప్రాజెక్టులకు దరఖాస్తు చేయాలన్నారు. ఆత్మావలోకనం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రతీ ఆచార్యుడు వినూత్నంగా ఆలోచిస్తూ, నూతన ఆవిష్కరణలకు నాందిపలకాలన్నారు. భవిష్యత్తులో పిహెచ్‌డి చేసే ప్రతీ విద్యార్థి సమాజ ప్రాధాన్యత ఉన్న అంశాలను పరిశోధన అంశాలుగా ఎంపిక చేసుకోవాలన్నారు. తద్వారా సమాజానికి ప్రత్యక్షంగా సహకారం చేయడం వీలవుతుందన్నారు. వర్సిటీలో నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇప్పటికే అవంతీ ఫీడ్స్ సంస్థలో ఎంఓయూ చేసుకుని ప్రత్యేక నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటూ ఉపాధి అవకాశాలను సాధించాలన్నారు.ఎస్‌టిపిఐ జాయింట్ డైరెక్టర్ ఎం.పి దూబే మాట్లాడుతూ స్టార్టప్‌లకు భారత వేదికగా కావాలని ప్రధాని నరేంద్రమోదీ ఆకాంక్షిస్తున్నారన్నారు. ప్రొడక్ట్ డిజైన్ శరవేగంగా జరిగే ప్రక్రియగా హ్యాకథాన్‌లు నిలుస్తాయన్నారు. సమస్యలను అవకాశాలుగా మార్చుకోవాలన్నారు. స్టార్టప్‌లకు అవసరమైన, అనువైన పరిస్థితులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. విశాఖ నగరంలో స్టార్టప్‌లకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. వ్యవసాయ ఆధారిత రంగాలలో స్టార్టప్‌లకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. స్టార్టప్‌లకు అవసరమైన సీడ్ ఫండింగ్‌ను సైతం అందిస్తామన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ సమాజానికి ఉపయుక్తమైన పరిష్కారాలను యువత అందించాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలకు సాంకేతిక సహకారంతో యువత వినూత్న పరిష్కారాలను అందించాలన్నారు. తక్కువ సమయంలో పరిష్కారాలు చూపడంలో యువత సామర్థ్యాలు ప్రస్ఫుటం అవుతాయన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య డి.లలిత భాస్కరి మాట్లాడుతూ మానసిక సమస్యలు, స్నేహ రోబో, ప్రజల రక్షణ, వ్యవసాయ, భవిష్యత్ నివాసాలు అనే ఆరు అంశాలపై విద్యార్థులకు పరిష్కారాలను చూపాలని కోరడం జరిగిందన్నారు. విజేతలకు రేపు బహుమతుల ప్రధానోత్సవం జరుపుతామన్నారు. మెత్తం 30 బృందాలు పోటీలో పాల్గొనడం జరిగిందని, అధికశాతం మంది వ్యవసాయ సంబంధ సమస్యలకు పరిష్కారాలు చూపడానికి ఆసక్తి చూపడం మంచి పరిణామమన్నారు.
కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కూడ నాగేశ్వర రావు, ఐటి విభాగాధిపతి ఆచార్య విజయానంద రావు, హ్యాకథాన్ సహ కన్వీనర్ ఆచార్య కె.వి రమణ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులను నిర్వాహకులు సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు.

# ప్రీ పిహెచ్‌డి పరీక్షలు ప్రారంభం

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఏయూన్యూస్,డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న ప్రి పిహెచ్‌డి పరీక్ష కేంద్రాలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సోమవారం మధ్యాహ్నం సందర్శించారు. డిసిఎంఎస్ అనెక్సర్ భవనంలో జరుగుతున్నర పరీక్షలను ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణతో కలసి పరిశీలించారు. మెత్తం 136 విద్యార్థులు దరఖాస్తు చేయగా 14 మంది గైర్హాజరయ్యారు. సబ్జెక్టుల వారీగా పరిశీలిస్తే అత్యధికంగా కామర్స్‌మేనేజ్‌మెంట్‌లో 38, ఎకనామిక్స్‌లో 15, ఎడ్యుకేషన్‌లో 10, హిందీ 05, జర్నలిజం 2, సంగీతం 3, పొలిటికల్ సైన్స్ 2, ఫిజికల్ ఎడ్యుకేషన్ 6, సోషల్ వర్క్ 4, సంస్కృతం 1, ఫిలాసఫీ 3, తెలుగు 22, యోగాలో 4 అభ్యర్థులు దరఖసాస్తుచేశారు. కార్యక్రమంలో డాక్టర్ టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనికేషన్ స్కిల్స్‌తో మెరుగైన అవకాశాలు

ఏయూన్యూస్,డిసెంబర్ :విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏయూ జర్నలిజం విభాగాధిపతి ఆచార్య పి.బాబి వర్ధన్ అన్నారు. శుక్రవారం ఉదయం దొండపర్తిలో స్పీక్ యూరో సంస్థను ఆయన ప్రారంభించారు. ఆంగ్లం అంతర్జాతీయ భాషగా రూపొందుతున్న అంతర్జాతీయ భాష కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. యూరోపియన్ భాషలను, ఆంగ్లాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అంతర్జాతీయంగా ప్రగతి సాధించడానికి ఆంగ్లం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ క్రిష్ణవీర్ అభిషేక్, గోపాల క్రిష్ణ, కె.శివ కుమార్, కె.సంతోష్ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మక ఆలోచనలే యువతకు పెట్టుబడి

### ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్

ఏయూన్యూస్,డిసెంబర్ :సృజనాత్మక ఆలోచనలే యువతకు నిజమైన పెట్టుబడి అని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఇంజనీరింగ్ కళాశాల ఇ.క్లాస్‌రూమ్‌లో నిర్వహించిన హ్యాకథాన్ బహుమతుల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేసి వారినుద్దేశించి ప్రసంగించారు. యువతలోని ఆలోచనలకు రూపం కల్పించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తాయన్నారు. సమాజ సమస్యలకు పరిష్కారాలు చేపడానికి యువతకు ఇది మంచి అవకాశమన్నారు. యువత చూపిన పరిష్కారాలు వాస్తవిక సమాజంలో అమలు జరపాలని సూచించారు. ఇటువంటి యువత సామర్థ్యాలకు వెలికితేసే కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ నేటి సాంకేతిక సమాజం లో మేధస్సే నిజమైన పెట్టుబడిగా నిలుస్తుందన్నారు. దీనిని గుర్తించి యువత తమ కాలాన్ని, జ్ఞానాన్ని సక్రమమార్గంలో వినియోగిస్తూ ముందుకు సాగాలన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల నుంచి నూతన ఆవిష్కరణలు,అంకుర సంస్థలు(స్టార్టప్)లు వచ్చే విధంగా ప్రోత్సహించడం జరుగుతోం దన్నారు.హ్యాకథాన్ కన్వీనర్ ఆచార్య డి.లలిత భాస్కరి మాట్లా డు తూ విద్యార్థుల ఆలోచనలు, తీర్చి దిద్దిన నమూనాలు, చూపిన పరిష్కారాలు అబ్బురపరు స్తున్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించా లనే స్ఫూర్తిని ఇవి అందించాయ న్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కూడ నాగేశ్వర రావు, సహ కన్వీనర్ కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రధమ బహుమతిని స్మార్ట్ అగ్రికల్చరల్ విభాగంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతిని ఫ్యూచరిస్టిక్ స్పేస్ హేబిటేషన్ విభాగంలో ఏయూ, ఐఐపిఇ విద్యార్థులు సంయుక్తంగా విద్యార్థులు తృతీయ బహుమతిని వుమెన్ సేఫ్టీపై గీతం, అనిట్స్, కెఎల్‌యూ, బెంగళూరు న్యాయ కళాశాల విద్యార్థుల బృందం అందుకున్నారు.

## క్రీడల్లో రాణిస్తే గుర్తింపు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూన్యూస్,డిసెంబర్:కీడల్లో రాణిస్తేనే జాతీయ స్థాయి గుర్తింపు క్రీడల్లో రాణిస్తేనే జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తుందని ఆంధ్రాయూనివర్సిటీలోని దూరవిద్యా విభాగం సంచాలకులు ఆచార్య పూజారి హరిప్రకాష్ తెలిపారు. ఆంధ్రాయూనివర్సిటీ పరిధిలో ఇటీవల నిర్వహించిన అంతర కళాశాలల క్రీడా పోటీల్లో బాక్సింగ్ ( హెవీవెయిట్ ) లో అద్భుత ప్రతిభ కనబరిచిన బిఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థి సింగూరు హేమంత రాజును ఆచార్య హరిప్రకాష్ బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. హేమంతరాజు నగరంలోని ప్రిజమ్ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం బిఎస్సీ చదువుతున్నాడు. హెవీవెయిట్ బాక్సింగ్ లో బంగారు పతకం సాధించాడు. అంతేకాదు 2017,2018, 2019 సంవత్సరాల్లో వరుసగా మూడేళ్ళు బాక్సింగ్‌లో బంగారు పతకాలు సాధించిన హేమంతరాజుకు అద్భుత భవిష్యత్ ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి విభిన్న పథకాలతో క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తున్నట్లు గుర్తుచేశారు. చదవుతో పాటు క్రీడల్లో కూడా ప్రవేశం ఉంటేనే విద్యార్థులు అద్భుత విజయాలు సొంతం చేసుకోవచ్చున్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడిని కూడా దూరం చేస్తాయని చెప్పారు. క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలతోపాటు ఉద్యోగావకాశాలు కూడా విస్తృతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బంగారు పతకం గెలిచిన విద్యార్థి హేమంత రాజు తండ్రి సింగూరు విశ్వనాథం కస్టమ్స్ డిపార్టుమెంట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంజీవిని కళాశాలల కరస్పాండెంట్ సిహెచ్.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ఎం.సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సేవలు విలువైనవి

ఏయూన్యూస్,డిసెంబర్ :ఆంధ్ర విశ్వవిద్యాలయం వికాసానికి బోధనేతర సిబ్బంది అందించిన సేవలు విలువైనవని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. బుధవారం సాయంత్రం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో నిర్వహించిన ఉద్యోగులు పదవీ విరమణ ఆత్మీయ సత్కార సభలో ఆయన పాల్గొన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సత్కరించారు. పదవీ విరమణ తరువాత జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏయూ బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డా. జి.రవికుమార్, చైర్మన్ పాత్రుడు, కార్యదర్శి పి.అప్పల రాజు, ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మలాదేవికి వర్సిటీ డాక్టరేట్

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి

ఏయూన్యూస్,డిసెంబర్ :ఆంధ్ర విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగ పరిశోధకురాలు టి.వై నిర్మలాదేవికి వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు బి. మీనా రావు పర్యవేక్షణలో 'పంచాయితీ రాజ్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్ ఇండియా– ఏ పొలిటికో లీగల్ స్టడీ' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో నిర్మలా దేవికి డాక్టరేట్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు. భారత పంచాయితీ వ్యవస్థలో రాజకీయ, న్యాయ దృక్కోణాలు అంశంపై అధ్యయనం జరిపారు. గ్రామ స్థాయిలో న్యాయ స్థానాలను ఏర్పాటు చేయడం వలన ప్రజలకు సత్వర న్యాయం లభిస్తుందని, మహిళలలకు 50 శాతం ప్రాధాన్యత కల్పించడానికి చట్టాలలో మార్పులు చేసి, ప్రాధాన్యతను వాస్తవ రూపంలో అమలయ్యేవిధంగా ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని ఆమె తన పరిశోధనలో సూచించారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలిగా నిర్మలా దేవి పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మలాదేవిని విభాగ ఆచార్యులు ఇ.ఏ నారాయణ, ఆచార్య నళిని, డాక్టర్ పి.ప్రేమానందం అభినందించారు.

# హేతుబద్ధ ఆలోచనలకు సైన్స్ ఉపకరిస్తుంది

## సైన్స్‌తో దేశ ప్రగతి సాకారం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూన్యూస్,డిసెంబర్:హేతుబద్ధ ఆలోచనలకు సైన్స్ ఉపకరిస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి. 107వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొనడానికి వెళుతున్న ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సోమవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సైన్స్‌తోనే దేశ ప్రగతి సాధ్యపడుతంఉదన్నారు. సైన్స్ అనువత్తరాలు టెక్నాలజీ అభివృద్ధికి ఉపకరిస్తాయన్నారు. ప్రాథామిక శాస్త్రాలు ఎంతో ప్రధానమన్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రేస్ నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ దృక్పధాలను పెంపొందించడానికి ఉపకరిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా బోధన రంగంలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. వీటిని అందిపుచ్చుకునే విధంగా యువత సిద్ధం కావాలన్నారు. ప్రతిభ ఆధారంగా నేడు నియామకాలు జరుగుతున్నాయన్నారు. ప్రతిభను సంపదగా చేసుకోవాలని సూచించారు. ప్రతీ విద్యార్థి అభ్యసనాన్ని ఆనందంగా నిర్వహించాలన్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రేస్‌లో పాల్గొనడం అరుదైన అవకాశమని, కార్యక్రమంలో ఎం.వి.ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామా రావు, ప్రిన్సిపాల్ ఏ.బాల క్రిష్ణ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ...నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

ఏయూన్యూస్,డిసెంబర్ :విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గత సంవత్సర కాలంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు.క్రమశిక్షణ....విద్యార్థి దశలో క్రమశిక్షణ వ్యక్తి ఉన్నతికి ఎంతో ఉపకరిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో మెలగే విధగా వారిని తీర్చిదిద్దుతున్నారు. నిత్యం తరగతులకు, ప్రాక్టికల్స్‌కు హాజరు కావడం, వీటిని స్వయంగా ప్రిన్సిపాల్ నిత్యం పర్యవేక్షించడం జరుగుతోంది. -తరగతిగదుల్లో అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటుచేసి, మరమ్మత్తులు పూర్తిచేసారు. -హాస్టల్‌లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టారు. -ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు ఉపాధి అవకాశాలకు ఒడిసిపట్టే విధంగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్(సిఆర్‌టి)ని నిర్వహించి, వారిని సంసిద్ధులను చేసారు. -పరిశ్రమలకు చెందిన నిపుణులతో ప్రత్యేక ప్రసంగాలు, తర్ఫీదును విద్యార్థులకు అందించడం జరిగింది. -పరీక్షల సమయంలో ఇన్విజిలేషన్‌లో ప్రతీ అధ్యాపకులు భాగం కావడం వలన పరీక్షల నిర్వహణ పటిష్టంగా జరుగుతున్నాయి. -సామాజిక వనాలు పెంచే చర్యల్లో భాగంగా కోరమండల్ ఫెర్టిలైజర్స్ సహాయంతో వేల సంఖ్యలో మొక్కలను పెంచే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. -నిరంతర తనిఖీ, పరవ్యవేక్షణల ఫలితంగా విద్యార్థుల హాజరు శాతాలు గణనీయంగా వృద్ధి చెందాయి- టెక్విప్ 3 నిధులతో విభాగాలు, ప్రయోగశాలకు అదనపు సదుపాయాలు, వసతుల కల్పన సాధ్యపడింది. -సీమెన్స్ నైణ్యాభివృద్ధి కేంద్రం సహాయంతో విద్యార్థుల్లో నైపుణ్యాలను వృద్ధి చేయడానికి అవకాశం ఏర్పడింది. విద్యార్థులు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులను నిర్వహించడం జరుగుతోంది.
-తరచూ విభాగాధిపతులతో సమావేశమవుతూ వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తూ విభాగాలను అభివృద్దికి ప్రణాళిక సిద్ధంచేసి అమలు చేస్తున్నాము
-విద్యార్థులకు సాధారణ తరగతులకే పరిమితం చేయకుండా విద్యార్థులను సాంస్కృతిక, క్రీడా రంగాలలో ప్రోత్సహించడం, వీటికి అవసరమైన వివిధ క్లబ్‌లను స్థాపించి, కార్యక్రరమాలను చేపట్టడం జరుగుతోంది
-తొలిసారిగా 18 గంటల జాతీయ హ్యాకథాన్ 'శీఘ్రుతంత్ర'ను సమర్ధవంతంగా నిర్వహించడం జరిగింది. -కంప్యూటర్,ప్రోగ్రామింగ్ న్యూమరికల్ మెథడ్స్‌పై విద్యార్థులకుప్రత్యేకమైనతరగతులన ం నిర్వహించడం జరుగుతోంది. ఈ తరగతులను నేరుగా ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు బోధించడంప్రత్యేకం. -అధ్యాపకుల కు సైతం వారి నైపుణ్యాలను మరింత ద్విగ ుణీకృతం చేస్తూ టీచింగ్ స్కిల్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌పై శిక్షణ తరగతులను నిర్వహించాము
-ప్రతీ విభాగంలో ఒక తరగతి గదిని టెక్విప్ నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతోంది - ఏయూ పూర్వవిద్యార్థుల సంఘాన్ని బలోపేతం చేస్తూ వారి సహకారంతో నూతన హాస్టల్స్‌ను నిర్మించడం జరుగుతోంది
-విద్యార్థులకు పైథాన్, ఐఓటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతోంది.

## విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా స్వాగతిస్తున్నాం

## ఏయూ పూర్వవిద్యార్థులు

ఏయూన్యూస్,డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలో ఇంజనీరింగ్ 1981-85 బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం సాయంత్రం వర్సిటీని సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆత్మీకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున వీరిని వీసీ సత్కరించారు. ఉన్నత స్థానాలలో స్థిరపడిన ఏయూ పూర్వవిద్యార్థులు వర్సిటీకి విలువైన సంపదగా నిలుస్తున్నారన్నారు. వీరి మేధస్సు, నిపుణత నేటి తరానికి ఎంతో అవసరమన్నారు. వర్సిటీకి మేధో సహకారం అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. వర్సిటీతో కలసి పనిచేయాలని నేటి తరం విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తూ, స్ఫూర్తిని నింపాలని ఆహ్వానించారు.ఆంధ్రవిశ్వవిదాృలయాన్ని సందర్శించడం, వర్సిటీ సత్కారం పొందడం పట్ల వీరు అమితానందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించిన ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతించారు. దార్శినికతతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దీని వలన వెనుకబడిన ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధి సాకారం అవుతుందన్నారు.కార్యక్రమంల ో లిండే పిఎల్‌సి సంస్థ ఏపిఏసి ఆపరేషన్స్ హెడ్ ఎం.వి.ఎస్ రామక్రిష్ణ, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వైస్ ప్రెసిడెంట్ యు.వి రమణ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ జిఎం ఎస్.వి కామేశ్వర్, భువనేశ్వర్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ సిఈఓ ఎన్.ఎన్ రావు తదితరులు పెద్దసంఖ్యలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన టెక్సాస్ వర్సిటీ ఆచార్యుడు

ఏయూన్యూస్,డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికాకు చెందిన టెక్సాస్ ఏ అండ్ ఎం వర్సిటీ ఆచార్యులు ఆనంద్ జె.పుప్పాల సందర్శించారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆత్మీయంగా భేటీ అయ్యారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య సంయుక్త పరిశోధనలు భాగస్వామ్యంపై చర్చించారు. జియోటెక్నికల్ ఇంజనీరింగ్ రంగంలో ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం జరుపుతున్న పరిశోధనలు ప్రగతిపై చర్చించారు. భవిష్యత్తులో పరిశోధన రంగంలో సంయుక్తంగా పనిచేయాలని వీసీ ఆచార్య ప్రనసాద రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆచార్య అనంద్ జె పుప్పాలను సత్కరించారు.

## కార్పస్ ఫండ్‌ను సేకరించాలి

ఏయూన్యూస్,డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయంపూర్వ విద్యార్థుల సంఘం వార్షిక సమావేశం వేవ్స్ 2019 విజయవంతం కావడం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం సమావేశ మందిరంలో వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, సంఘం కార్యవర్గంతో సమావేశమయ్యారు. వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సంఘం కార్పస్ ఫండ్‌గా రూ 50కోట్లు సమీకరించాలన్నిరు. దీనికి సమానమైన మెత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహనరెడ్డి అందింస్తామన్నారు.

## జనవరి 5 నుంచి ఏపిసెట్ సర్టిఫికేట్‌ల పరిశీలన

ఏయూన్యూస్,డిసెంబర్ :రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ 2019 సర్టిఫికేట్ల పరిశీలన జనవరి 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు తమ సర్టిఫీకేట్లతో కౌన్సెలింగ్ కేంద్రాలకు నిర్ధారిత తేదీలలో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. నాలుగు కేంద్రాలు ఏర్పాటు....సర్టిఫీకేట్ల పరిశీలకు ఏయూ దూరవిద్య కేంద్రం ఎదురుగా ఉన్న ఆన్‌లైన్ అడ్మిషన్ కేంద్రం, గుంటూరులోని ఏఎన్‌యూ క్యాంటీన్‌పైభాగంలో ఉన్న ఏపి హెల్ప్‌లైన్ సెంటర్, అనంతపురంలో ఎస్‌కెడి విశ్వవిద్యాలయం మహాత్మ జ్యోతిరావు పూలే భవనంలో, తిరుపతి ఎస్‌వి వర్సిటీలో జువాలజీ విభాగాధిపతి కార్యాలయంలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు. అభ్యర్థులు తమ వెంట పదోతరగతి, జనన ధృవీకరణ పత్రం, పీజీ ప్రొవిజనల్, ఓడి సర్టిఫీకేట్, పీజీ మార్కుల జాబితాలు, ఇటీవల తీసుకున్న కుల, ఇడబల్యూఎస్ సర్టిఫీకేట్, దివ్యాంగులు సర్టిఫీకేట్, నాలుగు ఫోటోలు తమ వెంట తీసుకురావాలన్నారు. దివ్యాంగులందరూ 8వ తేదీ ఉదయం 10 గంటలకు సర్టిఫీకేట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని సూచించారు.కౌన్సెలింగ్ తేదీలు...జనవరి 5వ తేదీన ఆంత్రొపాలజీ, హిస్టరీ, కెమికల్ సైన&్స, కామర్స్, కంప్యూటర్ సైన్స్ ఒడ్ అప్లికేషన్స్, 6వ తేదీన ఎకనామిక్స్, ఎద్యుకేషన్, ఇంగ్లీషు, ఎర్త్, అడ్మాస్ఫియరిక్, ఓషన్ అండ్ ప్లానిటరీ సైన్స్, ఎన్విరాన్‌మెంట్ సైన్స్, జియోగ్రఫీ, హిందీ, జర్నలిజం, లా కోర్సులకు, 7వ తేదీ లైఫ్ సైన్స్, లైబ్రరీ సైన్స్, మేనేజ్‌మెంట్, మేథమేటిక్స్, ఫిజికల్ సైన్స్, 8వ తేదీన ఫిజికల్ ఎద్యుకేషన్,కోర్సులు ఉంటాయి.

## థ్యాంక్యూ సిఎం సర్

ఏయూన్యూస్,డిసెంబర్ :విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి కృతజ్ఞతలు తెలపడానికి ర్యాలీగా తరలివెళ్లారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా భవనం నుంచి ఏయూ అనుబంధ కళాశాలకు చెందిన ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులు పెద్దసంఖ్యలో ముఖ్యమంత్రి సభా కార్యక్రమాలను తరలి వెళ్లారు. వీరంతా విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరు కావడంతో భారీ ర్యాలీగా వీరు తరలి వెళ్లారు.

## విశాఖ కేంధ్రంగా క్రీడా యూనివర్సిటి

ఏయూన్యూస్,డిసెంబర్ : విశాఖలో కేంద్రంగా క్రీడా యూనివర్సిటి ఏర్పాటుకు కృషి చేస్తామని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వెల్లడించారు.శనివారం ఏయూ వ్యాయామ విద్యావిబాగం జిమ్ లో ఆల్ ఇండియా యూనివర్సిటి మహిళా కిక్ బాక్సింగ్ పోటీలును ముఖ్యఅతిథిగా పాల్గోని ప్రారంబించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విశాఖ పరిపాలనా రాజధానికా ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రకటనను ప్రజలు అందరూ స్వాగతిస్తున్నారని, ఇది మంచి నిర్ణయంగా తెలిపారు. అలాగే విశాఖ క్రీడలకు నిలయంగా ఉందని, విద్యార్థులు తల్లి దండ్రులు పిల్లలను క్రీడల్లో పాల్గోనే విందంగా సహాకారం అందించడం పట్ల అభినందించారు. మిగతా విద్యార్థులకు ఆదర్సం కావాలన్నారు. క్రీడల్లో పాల్గోంటున్న విద్యార్థిణులు చూసి హైస్కూల్ పిల్లల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వర్సిటి లో గత ఏడాది ఆల్ ఇండియా యూనివర్సిటి పురుషులు, మహిళలు కిక్ బాక్సింగ్ క్రీడలు నిర్వహించడం జరిగిందని మరలా రెండవ సారి కూడా వర్సిటిలో క్రీడలు నిర్వహించడం తో పాటు దేశ వ్యాప్తంగా 200 కి పైగా క్రీడాకారులు పాల్గోనడం పట్ల కిక్ బాక్సింగ్ మహిళా క్రీడాకారులను ప్రశంసించారు. అనంతరం వ్యాయామ విద్యా విభాగంలో డాక్టర్ చిన్నారెడ్డి ఈనెల పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో ఆయనను వర్సిటి తరపున ఘనంగా సత్కరించారు. అనంతరం ఆల్ ఇండియా యూనివర్సిటి కిక్ బాక్సింగ్ పోటీలు ను ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎద్యుకేషన్ అండ్ స్పోర్ట్‌సైన్స్, ఆచార్య ఎన్ విజయమోహన్ అద్యక్షత న జరిగా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా యూనివర్శిటి మహిళా కిక్ బాక్సింగ్ లో దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్సిటి క్రీడాకారులు పాల్గోంటున్నారన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్, ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ ప్రిన్సిపాల్ ఆచార్య జి. సత్యనారాయణ, ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, ఏయూ వ్యాయామ విద్యావిబాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ జి.ఎస్. వర్మ, కిక్ బాక్సింగ్ అఫీసీయల్స్ ఆనందబాల, కె. చిన్నారావు, డాక్టర్ శివప్రాసద్, మేనేజర్లు క్రీడాకారులు ఎం.పి.ఇ.డి విద్యార్థులు పాల్గోన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy,
Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham,
Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422